ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM వరంగల్ fb.com/vaartha

PUBLISHED FROM WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE,TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 347 పేజీలు : 8+16 వెల : 6.50


రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు 3లో

ఆర్ఆర్ఆర్: 3 నెలల్లో భూసేకరణ.. పనులకు సైతం టెండర్లు 7లో



Government of India
CBC 22201/13/0162/2324

మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
సులభతర వ్యాపార పద్ధతులతో సాధ్యమౌతున్న వేగవంతమైన అభివృద్ధి
అంతర్గత జలమార్గాలపై వస్తు రవాణా 7 రెట్లు పెరిగింది, ప్రధాన ఓడరేవుల్లో నిర్వహణ సామర్థ్యం రెట్టింపు అయింది
మరింత సమాచారం కొరకు స్కాన్ చేయండి
మన సంకల్పం వికసిత భారత్



## ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి, బల్మూరి ఖరారు

### నేడు లేదా రేపు నామినేషన్లు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్య ర్థులను ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్, బల్మూరివెంకట్ పేర్లను ఫైనల్ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పెద్దలు వారికి ఫోన్ చేసి సమాచారం అందించారు. నామినేషన్ పత్రాల ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అద్దంకి దయా కర్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నుంచి టిక్కెట్ ఆశించారు. కానీ టిక్కెట్ దక్క లేదు. బల్మూరి వెంకట్ 2021 హుజురాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్ని కల నామినేషన్లగడువు జనవరి 18, గురువారంతో ముగియనుంది. ≫2



మంగళవారం ఎపిలోని సత్యసాయి జిల్లా లేపాక్షిలో గల వీరభద్రస్వామి ఆలయంలో ధ్యానముద్రలో ప్రధాని మోడీ 7లో

## లేపాక్షి శిల్పకళ మహాద్భుతం

### ఆలయాన్ని సందర్శించి అబ్బురపడిన ప్రధాని

### వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

'నాసిన్'కు అంతర్జాతీయ ఖ్యాతి: ప్రధాని 7లో

## 'హెల్త్ టెక్ హబ్'గా

# రాష్ట్రం అభివృద్ధి

### వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నాలుగో పారిశ్రామిక విప్లవ కేంద్రం

### ఫిబ్రవరి 28న బయో ఆసియా సదస్సులో ప్రారంభం

### ఫోరం చీఫ్ బొర్గె బ్రెండే, సిఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి ప్రకటన

**హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త:** వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో తెలంగాణాకు అరుదైన అవకాశం దక్కింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సి4ఐఆర్) హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ఒప్పందం కుదిరింది. బయో ఏషియా–2024 సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28న ఈ సెంటర్ ప్రారంభం కానుంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే(స్టేట్ హెల్త్ టెక్ ల్యాండ్‌స్కేప్) సాంకేతిక ఆధారిత కార్యక్రమం రూపుదిద్దుకుంటుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రెసిడెంట్ బోర్గెబ్రెండ్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చలు జరిపారు. అనంతరం సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు. లైఫ్‌సైన్సెస్ రంగంలో టెక్నాలజీ కలయికతో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి ≫2

### ప్రపంచ వేదికపై తెలంగాణ వెలుగు 7లో

'ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ' పెవిలియన్



మంగళవారం దావోస్‌లో ఫోరం చీఫ్ బొర్గె బ్రెండేతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి

## ఎంసెట్ పేరు మార్పు!

### మే 10 నుంచి పరీక్షలు.. పరిశీలనలో 2 పేర్లు

### మెడికల్ పేరుతో ఉన్న ఎం అక్షరం తొలగింపు!

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి జరగనున్న ఎంసెట్ పరీక్ష పేరు మారనుంది. ఇప్పటి వరకు ఇంజనీరింగ్ అండ్ మెడికల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఈఏఎం సీఈటీ)గా నిర్వహిస్తుండటంతో ఎంసెట్‌గా పరీక్షను నిర్వహిస్తున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా మెడికల్‌కి సంబంధించిన అడ్మిషన్లను ఎంసెట్ ద్వారా కాకుండా నీట్ ద్వారా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు ఎంసెట్‌గా కొనసాగుతున్న పరీక్ష పేరులో మెడికల్ పేరుతో ఉన్న ఎం అక్షరంను తొలగించాలని పరీక్షను నిర్వహిస్తున్న ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. అయితే ఇందుకు ప్రభుత్వ అనుమతి అవసరం ఉంటుంది. దీంతో ఎంసెట్ పేరు మార్పు కోసం ప్రభుత్వానికి ఉన్నత విద్యా మండలి ప్రతిపాదనలు పంపించినట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం ఇంజనీరింగ్‌తోపాటు ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సులకు సంబంధించిన ప్రవేశలను మాత్రమే ఎంసెట్ ద్వారా నిర్వహిస్తున్నారు. మెడికల్, డెంటల్ కోర్సులకు సంబంధించిన ప్రవేశలు నిర్వహించడం లేదు. ఈ నేపథ్యంలో ఎంసెట్‌లో ఉన్న ఎం అక్షరం తొలగించి ఇంజనీరింగ్(ఈ) అగ్రికల్చర్(ఏ) ఫార్మసీ(పీ) కోర్సుల్లో ప్రవేశాలను చేపడుతున్న నేపథ్యంలో ఇకపై టీఎస్ ఈఏపీ సెట్‌గా గానీ లేదంటే ఈపీఏ సెట్‌గా గానీ నిర్వహించాలని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వం ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకోవల్సి ఉంది. రెండింటిలో ఏదో ఒక పేరును ఖరారు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఏడాది జరిగే పరీక్షను మారే పేరుతోనే నిర్వహించనున్నారు. అయితే ఇప్పటికే ఏపీలో ఎంసెట్ పేరును ఏపీ ఈఏపీ పేరుతో నిర్వహిస్తున్నారు. తెలంగాణలో కూడా ఈ ఏడాది నుంచే ఎంసెట్ పేరు మారే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రంలో ఎంసెట్–2024 పరీక్షలను మే 10 నుంచి నిర్వహించాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించినట్టు సమాచారం. ఇందుకు సంబంధించిన తేదిల ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి సమర్పించింది. మే 10, 11 తేదిల్లో అగ్రికల్చర్ పరీక్షను నిర్వహించనుండగా.. మే 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించాలని భావిస్తున్నారు. పరీక్షల తేదిలతోపాటు.. ఎంసెట్ పేరు మార్పుకు సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రస్తుతం విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే ఉన్న నేపథ్యంలో.. సీఎం దావోస్ పర్యటనలో ఉన్నందున పర్యటన ముగించుకొని ఈ నెల 20న హైదరాబాద్ రానున్నారు. సీఎం హైదరాబాద్ వచ్చిన తరువాత దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.



## పూర్తి బడ్జెట్‌కే సర్కార్ మొగ్గు

### ఆరు గ్యారంటీలకు అత్యంత ప్రాధాన్యం.. 100 రోజుల్లో అమలుకు కార్యాచరణ

### ఉద్యోగ నియామకాలపై ప్రత్యేక దృష్టి..18 నుండి 27 వరకు శాఖల వారీగా చర్చలు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర 2024–25 వార్షిక అంచనా బడ్జెట్ పూర్తి స్థాయిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని రేవంత్‌రెడ్డి సర్కార్ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. తొలుత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టాలనే ఆలోచన చేసినా ఎట్టకేలకు పూర్తి స్థాయి బడ్జెట్‌పైనే మొగ్గు చూపినట్లు సమాచారం. త్వరలో దేశ వ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరుగనున్న నేపధ్యంలో ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం 2024–25 వార్షిక సంవత్సరానికి తాత్కాలికంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఇందువల్ల రాష్ట్రానికి కేంద్రం నుండి ఏ మేరకు నిధులు, గ్రాంటులు, పన్నుల్లో వాటాగా వస్తుందనే దానిపై స్పష్టత ఉంటే పరిస్థితి లేకపోవడంతో తెలంగాణ బడ్జెట్ కూడా ఓట్ ఆన్ అకౌంట్ తీసుకు రావాలా లేక పూర్తి బడ్జెట్ పెట్టాలా అనేది దిశగా రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జనలు పడింది. దీంతో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ రూపకల్పనలో రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారుల్లో ఒకింత సందిగ్ధత నెలకొంది. అయితే చివరికు పూర్తి స్థాయి బడ్జెట్ రూపకల్పనకే సర్కార్ నిర్ణయించినట్లు సమాచారం. దీంతో 2024–25 రాష్ట్ర వార్షిక అంచనా బడ్జెట్ ప్రతిపాదనల తయారీలో కేంద్ర ప్రయోజిత పథకాలను దృష్టిలో ఉంచుకోనున్నారు. కేంద్ర పథకాలను గమనంలో ఉంచుకుని రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంటు రూపంలో కొంత మేర నిధేలు ఇస్తే, కేంద్రం నుండి ఎక్కువ నిధులు పొందవచ్చని భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో బడ్జెట్‌కు రూపకల్పన చేయనున్నారు. దీనికి సంబంధించి కొత్త బడ్జెట్‌పై ఇప్పటికే కసరత్తు ప్రారంభమైంది. ఈ నెల 11వ తేదీ నాటికే అన్ని ప్రభుత్వ శాఖల నుండి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందాయి. ఈ నేపధ్యంలో ఏ శాఖకు ఏ మేరకు నిధులు అవసరం అవుతాయనేదానిపై వాస్తవ పరిస్థితులను అంచనా వేసేందుకు ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకూ ఆర్థిక శాఖ వివిధ శాఖల వారీగా సమీక్షలు నిర్వహించనుంది. ఈ సమీక్షల్లో ఆర్థిక శాఖ మంత్రి విక్రమార్క కూడా పాల్గొనున్నారు. ప్రధానంగా కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతలకు అనుగుణంగా శాఖల వారీగా నిధులు కేటాయించనున్నారు. ఎన్నికల ముందుకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్ట నున్నారు. శాఖల వారీగా ప్రతిపాదనల తయారీలో ఈఅంశాన్ని ప్రధానంగా పరిగణలోకి ≫7

## ఇడి విచారణకు కవిత గైర్హాజర్.. 7లో

తాఖీదు.. కవిత సమాధానం.. అంతా సీక్రెట్



## అయోధ్య రామ ప్రతిష్ఠ మోడీ సొంతమా?

### జోడో న్యాయ్ యాత్రలో రాహుల్

**కోహిమా, జనవరి 16:** అయోధ్యరామ మందిర ప్రాణ ప్రతిష్టకార్యక్రమానికి తనతోపాటు కాంగ్రెస్ నాయకులు కూడా వెళ్లలేనిపరిస్థితి ఉందని, ఆ కార్యక్రమాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మోడీచుట్టూ జరిగే రాజకీయ కార్యక్రమంగా మార్చివేసారని రాహల్‌గాంధీ వ్యాఖ్యానించారు. భారత్‌జోడో న్యాయ్‌యాత్ర కొనసాగిస్తూనే రాహుల్ గాంధీ మార్గమధ్యంలో మీడియాతోమాట్లాడు తున్నారు. మణిపూర్, నాగాలాండ్‌లలో రాహుల్ మాట్లాడుతూ అయోధ్య ప్రాణప్రతిష్ట ≫2



## ఎపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన గిడుగు రుద్రరాజును సీడబ్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేసారు. తనను పీసీసీ అధ్యక్షురాలిగా నియమించినందుకు షర్మిల హర్షం వ్యక్తం చేసారు. పార్టీ కీలక నేత రాహుల్ గాంధీకి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ పునరుద్ధరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ≫2

## రైతు బంధు సొమ్ము నేటి నుండి మళ్లీ జమ

### బాండ్ల వేలం ద్వారా నిధులు సేకరించిన సర్కార్

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులకు యాసంగి సాగు పెట్టుబడి నిమిత్తం మళ్లీ రైతు బంధు నిధులు జమ కానున్నాయి. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసింది. బహిరంగ మార్కెట్‌లో రాష్ట్ర ప్రభుత్వ బాండ్లను రిజర్వ్ బ్యాంక్ మంగళవారం వేలం వేయడం ద్వారా 2 వేల కోట్ల రూపాయలను సేకరించింది. ఈ నిధుల్లో కొంత రైతు బంధుకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతు బంధు నిధులు జమ మళ్లీ ప్రారంభం కానుంది. కాగా యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు పథకానికి 7,625 కోట్ల రూపాయల మేర నిధులు అవసరం కాగా, ఇప్పటి వరకూ ఎకరం విస్తీర్ణం లోపు కలిగిన 21 లక్షల మంది రైతులకు 1,050 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖ వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. ≫2



## 'గొర్రెల గోల్‌మాల్'పై ఎసిబి విచారణ

### రూ.2.10 కోట్ల కుంభకోణం

పశుసంవర్ధక శాఖలో నాటి ఓఎస్‌డి కల్యాణ్, ఎడిలు రవికుమార్, కేశవచారి, కాంట్రాక్టర్ మోయిద్‌లపై గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు

మాజీ మంత్రి తలసానికి ఎసిబి తాఖీదులు?

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో పశు సంవర్ధక శాఖలో గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన రెండు కోట్ల పది లక్షల రూపాయల గోల్‌మాల్ కేసు ఎసిబికి చేరింది. ఈ కేసును ఎసిబికి బదలాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో పశు సంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్‌తో పాటు అసిస్టెంట్ డైరక్టర్లు రవికుమార్, కేశవచారి, గొర్రెల కొనుగోలులో కాంట్రాక్టర్‌గా వున్న సయ్యద్ మోయిద్‌లపై గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదు కాగా దీనికి సంబంధించిన విచారణను ఇకముందు ఎసిబి చేబట్టనుంది. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజున ఎసి గార్డ్స్‌లోని పశు సంవర్ధక శాఖ ప్రధాన కార్యాలయం నుంచి కొన్ని ఫైళ్ల గల్లంతు కాగా తాజాగా వెలుగు చూసిన గొర్రెల కొనుగోలు నిధుల స్కాంకు దీనితో లింకు వుందని ఎసిబి అధికారులు అనుమానిస్తున్నారు. ఇదే కేసులో అప్పటి పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు ఎసిబి అధికారులు నోటీసులు జారీ చే శారని తెలిసింది. పశు సంవర్ధక శాఖలో గొర్రెల పంపిణీ పథకం నిధుల గోల్‌మాల్‌లో మరికొందరు నిందితులుగా వుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పశు సంవర్ధక శాఖలో గతంలో అనేక అక్రమాలు జరిగినట్లు వార్తలు రావడం తెలిసిందే. ఇందులో కొన్నింటిపై తూతూ మంత్రంగా విచారణ జరగడం విదిత మే. కాగా వీటన్నింటికన్నా భిన్నంగా వెలుగు చూసిన గొర్రెల పంపిణీ నిధుల స్వాహా కేసు పశు సంవర్ధక శాఖకు చెందిన పలువురు అధికారుల మెడకు చుట్టుకుంటోంది. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు ≫7

# ఛాతీలో నొప్పితో ఆసుపత్రిలో చేరిన తమ్మినేని

## ఆరోగ్యం నిలకడగానే ఉందని ప్రకటించిన పార్టీ వర్గాలు



**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఛాతిలో నొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు పార్గీ వర్గాలు ప్రకటించాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా తమ్మినేని వీరభద్రం తన సొంతగ్రామమైన తెల్దారుపల్లికి వెళ్లారు. రెండు రోజులుగా అక్కడే ఉంటున్నారు. మంగళవారం ఛాతీలో నొప్పి రావడంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకున్నారు. తమ్మినేనికి చికిత్స అందించిన డాక్టర్ల సూచన మేరకు ఆయనను హైదరాబాద్‌కు తరలించారు. దీంతో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతం ఐసీయూ చికిత్స పొందుతున్నట్టు పార్గీ వర్గాలు ప్రకటించాయి. చికిత్సను అందిస్తున్న డాక్టర్లు తమ్మినేని వీరభద్రంకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించినట్టు చెప్పారు. ప్రస్తుతం డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు. అయితే తమ్మినేని ఆరోగ్యం గురించి ఆందళన చెందాల్సిన అవసరం లేదని.. పార్టీ కార్యకర్తలు ఎవరూ హాస్పిటల్‌కి రావొద్దని డాక్టర్లు సూచినట్టు పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతం తమ్మినేని ఆరోగ్యం స్థిరంగా నిలకడగానే ఉన్నట్టు వైద్యులు చెప్పారని పార్టీ వర్గాలు ప్రకటించాయి.

# ఢిల్లీకి తెలంగాణ బిజెపి నేతలు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి నేతలు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఆల్ ఇండియా లెవల్‌లో పార్లమెంటు ఎన్నికలపై అన్ని రాష్ట్రాల నేతలతో జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సమావేశం కానున్నారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను చర్చించే క్రమంలో భాగంగానే నేతలు అక్కడికి వెళ్లారు. తెలంగాణలోని 17పార్లమెంటు నియోజకవర్గాలను మూడు, నాలుగు పార్లమెంటులను కలిపి ఒక క్లస్టర్‌గా బిజెపి ఏర్పాటు చేసింది. క్లస్టర్‌లకు ఇంచార్జ్‌లుగా ప్రేమేందర్‌రెడ్డి, బంగారుశృతి, కాసం వెంకటేశ్వర్లు, ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యే దర్మారావులకు అప్పగించే అవకాశం ఉందని తెలిసింది. వీరితో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌లు బుధవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల ఆధారంగా, రెండు, మూడు స్థానాలలో నిలిచిన అభ్యర్థులతో సైతం భేటి కానున్నారు. ఈసారి ఎన్నికలలో 10పార్లమెంటు స్థానాలే లక్ష్యంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

# బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధానకార్యదర్శిగా చంద్రశేఖర్

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు జారీ చేశారు. చంద్రశేఖర్ ప్రస్తుతం రాజస్థాన్ సంస్థగత ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం. రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా పని చేసిన మంత్రి శ్రీనివాస్ బదలీ తరువాత బిజెపి ఎవరిని నియమించలేదు. పార్లమెంటు ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో చంద్రశేఖర్‌ను నియమించింది.

# 'గుంటూరు కారం' విలన్లు.. మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి

## మండిపడుతున్న విద్యార్థి, యువజన సంఘాలు

## తొలగించకపోతే థియేటర్ల ముందు ఆందోళన

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** గుంటూరు కారం సినిమాలోని విలన్ల పాత్రలకు కమ్యూనిస్టు మహాయోధులైన మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడంపై వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. వెంటనే విలన్ పాత్రలకు పెట్టిన మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. పేర్లను తొలగించకపోతే థియేటర్ల ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. గుంటూరు కారం సినిమాలో విల్లన్ల పాత్రలకు కమ్యూనిస్టు మహాయోధులైన కారల్ మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతరకరమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మండిపడ్డారు. సినిమా చిత్ర బృందం డైరక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విలన్ల పాత్రలకు సమసమాజం కావాలని, ఆకలి, పేదరికం పోవాలని కోరుకున్న మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం వారిని అవమానించడమేనని.. మా ర్క్సిస్టు మహనీయులను అగౌరవపరిచే విధంగా ఉన్న సన్నివేశాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలంగా కాకుండా.. ప్రపంచ మానవాళీ విప్లవాలకు దారులు చూపిన మార్క్స్, లెనిన్ జీవితాల ఆధారంగా సమాజ గమనానికి ఉపయోగపడే విధంగా సినిమాలు తీయగలరా అని త్రివిక్రమ్ శ్రీనివాస్‌ని సంఘాల నేతలు ప్రశ్నించారు. గుంటూరు కారం సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌కి మతిభ్రమించిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్య దర్శి కె ధర్మేంద్ర మండిపడ్డారు. శ్రామికవర్గ నేతలు, మార్క్సిస్టు మహోపాధ్యా యుల పేర్లను విలన్ పాత్రదారులకు పెట్టి సమాజానికి తప్పు డు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. వెంటనే విలన్ పాత్రలకు పెట్టిన పేర్లను తొలగించకపోతే థియేటర్ల ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# తెలంగాణలోని ఇద్దరు ఆంధ్ర అధికారులకు ఐఎఎస్ హోదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** ఇద్దరు ఆంధ్రా ప్రాంతానికి చెందిన అధికారులకు కేంద్రం ఐఏఎస్ హోదా కట్టబెట్టింది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో తెలంగాణ రాష్ట్ర అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించేందుకు 10 మంది జాబితాను కేంద్రానికి పంపారు. అందులో ముగ్గురు ఏపీ వాళ్లు ఉన్నారు. అయితే ఆ ముగ్గురిలో ఇద్దరికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం టిక్ పెట్టింది. ఆ ఇద్దరు అధికారులకు నాన్ రెవెన్యూ కోటాలో ఐఏఎస్ హోదా లభించింది. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కె.సీతాలక్ష్మీ, జి.పణీందర్‌రెడ్డిని ఐఏఎస్ అదికారులుగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. నాన్ రెవెన్యూ కోటా నుంచి ఐఏఎస్‌గా ఉన్న ఒమర్ జలీల్, అర్వింద్‌సింగ్ పదవీ విరమణతో రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. ఒక్కో పోస్టుకు ఐదుగురు చొప్పున పది మంది అధికారులు గత నెల 20న ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. సీతాలక్ష్మీ, ఫణీందర్‌రెడ్డితోపాటు వి.శ్రీనివాసులు, యాదగిరిరావు, చంద్రశేఖర్‌రెడ్డి, సైదా, మహేందర్, మధుకర్ బాబు, పద్మజరాణి, పంకజ ఇంటర్వ్యూలకు వెళ్లిన వారిలో ఉన్నారు.

# సంక్రాంతికి టిఎస్ఆర్టీసికి రూ.12 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ టీఎస్ఆర్టీసీకి కాసుల పంట పండించింది. ఈ పండుగ సందర్భంగా సంస్థ నడిపిన ప్రత్యేక బస్సుల ద్వారా రూ.12 కోట్ల ఆదాయం సమకూరింది. గతంలో ఎన్నడూ లేని విధంగా టీఎస్ఆర్టీసీ సంక్రాంతికి 6261 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నుంచి రద్దీ ఎక్కువగా ఉన్న కరీంనగర్, వరంగల్, విజయవాడ, ఖమ్మం తదితర రూట్లలో ఎక్కువ బస్సులను తిప్పింది. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శని, ఆది, సోమ, మంగళ వారాల్లో మొత్తంగా 80 లక్షల మంది టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఆ శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. సంక్రాంతికి ప్రశాంతంగా ప్రజలను సొంతూళ్లకు చేర్చడంలో పాలుపంచుకున్న టీఎస్ఆర్టీసీ సిబ్బందికి అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు

# జైపాల్‌రెడ్డి పేరు.. సిఎంతో చర్చించి నిర్ణయం

## ● మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 16, ప్రభాతవార్త :** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర మాజీమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి పేరుపెట్టే విషయమై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పా టులో జైపాల్‌రెడ్డిది కీలకపాత్ర అని ఆయన అన్నారు. నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తిస్థల్ వద్ద మంగళవారం జైపాల్‌రెడ్డి 82వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఏర్పాటుకు నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని ఒప్పించడంలో మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణా రావు, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన జైపాల్‌రెడ్డికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ తప్పకుండా వస్తుందని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని నాయకులు, ఉద్యమకారులకు జైపాల్‌రెడ్డి చెప్పేవారని కోమటిరెడ్డి గుర్తు చేసారు. హైదరాబాద్ కేంద్ర పాలితప్రాంతం కాబోదని భరోసా ఇచ్చారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ ప్రతిపక్షాలు వేలెత్తి చూపకుండా పనిచేసారని అన్నారు.

### ఐదుగురు ఉత్తమ పార్లమెంటేరియన్లలో ఒకరు: మంత్రి పొంగులేటి

దేశంలోని ఐదుగురు ఉత్తమ లోక్‌సభ సభ్యుల్లో జైపాల్‌రెడ్డి ఒకరని మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. జైపాల్‌రెడ్డిని నేటికీ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు గుర్తు చేసుకుంటాయని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్లకు ప్రజ లు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని పొంగులేటి అన్నారు.

### జైపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి: మందకృష్ణ మాదిగ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాట్లాడుతూ జైపాల్‌రెడ్డిని దేశంలో ఉండే ప్రతి ప్రజాస్వామికవాది ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఉద్యమాన్ని నీరుగార్చకుండా చివరి వరకు పోరాటం చేయాలని చెప్పేవారని తెలిపారు.

### ఆయనవి నీతినిజాయితీతో రాజకీయాలు : ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

దివంగత మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి నీతి నిజాయితీలతో జీవితకాలం రాజకీయాలు చేసారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. తన తండ్రి కేంద్ర మాజీ మంత్రి జి.వెంకట స్వామి (కాకా)తో ఎంతో సన్నిహిత సంబంధాలున్నాయని గుర్తు చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న వివేక్‌తోపాటు ఆయన తనయుడు విశాఖ ఇండస్ట్రీస్ జెఎండి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో జైపాల్‌రెడ్డి కృషి మరువలేని దన్నారు. జయంతి వేడుకల్లో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్య నేతలు పాల్గొన్నారు.



మంగళవారం నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తిస్థల్ వద్ద జైపాల్‌రెడ్డి 82వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

### నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డికి కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్, కుమార్‌రావు, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తు

## మూడు పార్లమెంటు నియోజకవర్గాల మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తును ప్రారంభించింది. మంగళవారం ఇందిరాభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఎఐసిసి కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, రోహిత్ చౌదరి, ఫేహీం ఖురేషీ, ఫిరోజ్ ఖాన్‌లు పాల్గొన్నారు. సమావేశానికి డిసిసి అధ్యక్షులు డిసిసి అనిల్‌కుమార్ యాదవ్ అధ్యక్షత వహించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సికిందరా బాద్, హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో సరైన ఫలితాలు రాకపోవడంపై ఈ నియోజకవర్గాలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించింది. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అహర్నిషలు కష్టపడి పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని దీపాదాస్ మున్షి పేర్కొన్నారు మూడు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో బలాలు, బలహీనతలు అంచనా వేసుకుని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించే విధంగా నాయకులు కృషి చేయాలని పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపి ఎత్తుగడతలు తిప్పి కొట్టి ప్రజలు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపేలా నాయకులు కృషి చేయాలని సూచించారు.

# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెదరింపు కాల్స్

## డిజిపి రవిగుప్తాకు ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** బిజెపి నాయకుడు గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్ ఆగడం లేదు. ఇప్పటికే అనేకమా ర్లు రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ రావడం తెలిసిందే. తాజాగా సంక్రాంతి పండ గ రోజున రాజాసింగ్‌కు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి శ్రీరామ నవమి శోభాయాత్ర చేబడితే చంపేస్తామని బెదిరించారు. కాగా దీనిపై రాజాసింగ్ మంగళవారం డిజిపి రవిగుప్తాను కలిసి ఫిర్యాదు చేశారు. తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వస్తుండడంపై విచారణ చేయాలని, దోషులను కఠినంగా శిక్షిం చాలని ఆయన కోరారు.

అనంతరం మీడియాతో రాజాసింగ్ మాట్లాడుతూ బెదిరింపు కాల్స్‌కు తాను భయపడేది లేదని, నమ్మిన సిద్ధాంతాల కోసం ఎంత దూరమైన వెళతానని చెప్పారు. రాముడి శోభా యాత్ర చేసి తీరుతానని ఈ సం దర్భంగా ఆయన తెలిపారు. గతంలోనూ రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ రాగా ఇందులో కొన్ని కాల్స్ పాకిస్తాన్ నుంచి వచ్చినట్లు పోలీసులు తేల్చారు.

తాజాగా మరో వారం రోజుల్లో అయోధ్యలో కొలువుతీరిన పురాన పురుషుడు శ్రీరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరగనున్న నేపథ్యంలో రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ రావడంపై పోలీసులు విచారణ మొదలు పెట్టారు. కాగా రాజాసింగ్‌కు ఇప్పటికే 4 ప్లస్ 4 గన్‌మెన్ల పాకర్యంతో పాటు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని పోలీసు శాఖ సమకూర్చింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## ప్రభావం చూపుతున్న ఎండలు

## సాధారణం కన్నా అదనంగా 4 డిగ్రీలు నమోదు

## సంక్రాంతికి ఈ స్థాయి నమోదు కావడం ఇదే తొలిసారి

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండలు మొదలయ్యాయి. చాలి కాలం పూర్తిగా ముగియక ముందే ఎండలు ప్రభావం చూపుతున్నాయి. జనవరి నెలలోనే సాధారణం కంటే మించిన ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. గత వారం క్రితం వరకూ చలి గాలులు వీస్తూ కాస్త చలిగా అనిపించినా ఇప్పుడు ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతూ వెచ్చగా ఉంటోంది. ఈ ఏడాది సంక్రాంతికి వేడి పెరగడం, చరిత్రలో ఎన్నడూ ఇంత ఉష్ణోగ్రతలు పెరగడం జరగ లేదని అధికారులు అంటున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 34 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రధానంగా అడవులు అధికంగా ఉన్న ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో సాధారణం కన్నా 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. జనవరి 8వ తేదీ నుండి మొన్నటి వరకూ సాధారణం కంటే దాదాపు 2.5 డిగ్రీల నుండి 3 డిగ్రీల వరకూ ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమ, మంగళ వారాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో వివిధ జిల్లాల్లో కనిష్టంగా 15 డిగ్రీల నుండి 18 డిగ్రీలకు చేరుకుంటున్నాయి. గరిష్టంగా 31 డిగ్రీల నుండి 34 డిగ్రీలు రికార్డు కావడం విశేషం. హైదరాబాద్‌లో కనిష్టంగా 17 డిగ్రీల నుండి 19 డిగ్రీలు, గరిష్టంగా 30 డిగ్రీల నుండి 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు చోటు చేసుకున్నాయి. గత ఏడాది జనవరి 14వ తేదీ వరకూ హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువగా నమోదైన పరిస్థితుల్లో అందుకు భిన్నంగా గత వారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తగ్గని పరిస్థితి హైదరాబాద్‌లోనూ ఉంది. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు 10.3 డిగ్రీల నుండి 14.9 డిగ్రీల వరకూ నమోదయ్యాయి. మిగిలిన జిల్లాల్లో మాత్రం 15.2 డిగ్రీల నుండి 18.5 డిగ్రీల వరకూ సాధారణం కంటే మించి రాత్రి పూట ఉష్ణోగ్రతలు నెలకొన్నాయి. అదే హైదరాబాద్‌లో అయితే రాత్రి పూట ఉష్ణోగ్రతలు పటాన్‌చెర్వులో 15.4 డిగ్రీలు కాగా, అత్యధికంగా అంబర్‌పేట్‌లో 21 డిగ్రీల మేర సాధారణం కంటే మించి ఉష్ణోగ్రతలు నెలకొన్నాయి. కాగా తెలంగాణలో వేడి వాతావరణానికి కారణమయ్యే మహారాష్ట్రలోని అంతర్భాగం తూర్పు వైపు నుండి వేడి గాలులు వీచడం ఒక పరిణామంగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ అవసరం

## గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్ సమస్యపై డిజిపి రవిగుప్తా సమీక్ష

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాల్లో (గ్రేటర్ హైదరాబాద్) ట్రాఫిక్ పరిస్థితులపై డిజిపి రవి గుప్తా మంగళవారం తన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. నిఘా విభాగం అదనపు డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ అదనపు పోలీసు కమిషనర్లు విక్రం సింగ్ మాన్ (శాంతి భ ద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి, రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, మల్టీ జోన్ 2 ఐజి డాక్టర్ తరుణ్ జోషి తదితరులు పాల్గొన్న ఈ సమీక్షలో గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలపై డిజిపి రవిగుప్తా కీలక సూచనలు చేయడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పైనా ఆరా తీశారు. దీంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి ప్రజలు బయట పడేందుకు అధికారులు నిర్మాణాత్మక సూచనలు చేయడంతో పాటు వాటిని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఇదే సమయంలో ట్రాఫిక్ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణను అందించాలని ఆయన సూచించారు. కాగా ఈ సమావేశంలో పాల్గొన్న ట్రై కమిషనరేట్ల అధికారులు గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్ సమస్య నుంచి గట్టెక్కేందుకు స్కై వాక్‌లు ఫ్లై ఓవర్ల నిర్మాణం, పూర్తయి అందుబాటులోకి వచ్చిన వాటి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మూసీ నదిపై పలుచోట్ల కొత్తగా నిర్మించనున్న వంతెనల గురించి కూడా వారు వివరించారు. కాగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అంశాలను వీలైనంత త్వరగా అందుబాటులోకి వ చ్చేలా కృషి చేయాలని అధికారులను డిజిపి ఆదేశించారు.



# భారీగా తగ్గిన మిర్చి ధరలు

## రూ.2 నుండి రూ.4 వేలు మేర తగ్గింపు

## ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మిర్చి ధరలు భారీగా తగ్గాయి. మార్కెట్‌లో మిర్చి ధరలు గణనీయంగా పడిపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. డిసెంబరులోనే ప్రారంభమైన మిర్చి ధరల పతనం జనవరి మొదటి వారం నుండి మరింత తీవ్రతరం అయింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఎర్ర మిర్చి పండించే వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ధర భారీగా పడిపోయింది. తేజా వంటి ప్రీమియం రకాలకు క్వింటాల్‌కు 2 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ తగ్గుదల చోటు చేసుకుంది. మార్కెట్‌కు వచ్చిన నిల్వల్లో తేమ స్థాయి ఎక్కువగా ఉన్నాయనే సాకుతో వ్యాపారులు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండు నెలల్లో రాష్ట్రంలో ప్రీమియం రకాల మిర్చి ధరలు 16 నుండి 25 శాతం వరకూ తగ్గాయి. అధికారులు వెల్లడించిన ప్రకారం ధర స్థిరీకరించే లోపు మరో 2 నుండి 5 శాతం వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా నాణ్యమైన దిగుబడి నిచే రెండవ తీత మిరప ఈ నెల చివరి నుండి లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభమవుతుందని అంటున్నారు. ఈ విధంగా రెండోసారి పండించిన మిర్చి పంటకు రైతులకు లాభాన్ని చేకూర్చుతుందని అంచనా వేస్తున్నారు.

ఇక మిర్చి ఎగుమతి మార్కెట్ కూడా ఈ ఏడాది అంతగా ప్రోత్సాహకరంగా లేదని వ్యాపారులు వెల్లడిస్తున్నారు. దీనికి తోడు రాష్ట్రంలోని ముఖ్యంగా వరంగల్, భద్రాచలం తదితర ప్రాంతాల్లోని మిర్చి పంటకు తెగుళ్లు సోకి దాని ప్రభావం నాణ్యతపై చూపుతోంది. కాగా గత ఏడాది రైతులు పండించిన మిర్చికి మంచి ధరలు రావడంతో ఈ సారి వరితో సహా ఇతర పంటలను తగ్గించి అదే పంటను రైతులు ఎక్కువగా సాగు చేశారు. దీంతో రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి సాగు విస్తీర్ణం 36 శాతం పెరిగింది. అసమానతలు ఉన్నప్పటికీ ధరలు క్వింటాల్‌కు 20 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకూ ఉండవచ్చని మార్కెటింగ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.




**తెలంగాణ ప్రభుత్వం**
**మునిసిపల్ కౌన్సిల్, వేములవాడ**
**ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

1) నిట్.నెం.E1/458/VMD/14th FC పనితీరు గ్రాంట్లు/2017-18, A) పని పేరు: CC కాలువల నిర్మాణం, (A) నుండి CC కల్వర్టుల నిర్మాణం H.No.9-2-44/1A బూరవేని మల్లేశం ఇంటి నుండి చింతపంటి అంజయ్య ఇంటికి, (బి) సంవత్సరం 2017-18, 14వ ఎఫ్‌సి పనితీరు గ్రాంట్స్ కింద వార్డు నెం.26లో హెచ్.నెం.9-3-48 లగిశెట్టి నారాయణ నుండి గౌతం ఇడ్లీ సెంటర్ వరకు సిసి డ్రెయిన్ నిర్మాణం , (SC కోసం రిజర్వ్ చేయబడింది), 2వ పిలుపు, B) మొత్తం అంచనా వ్యయం రూ.7.00 లక్షలు, 2) నిట్.నెం.E1/462/VMD/13th FC/2014-15, A) పని పేరు: 13th FC 2014-15 కింద వేములవాడ మునిసిపాలిటీలో వార్డు నెం 11 & 12లోని వివిధ ప్రదేశాలలో CC డ్రైన్‌లు, CC కల్వర్టుల నిర్మాణం మరియు CC రోడ్లు వేయడం, 2వ పిలుపు, బి) మొత్తం అంచనా వ్యయం రూ. 16.00 లక్షలు, 3) నిట్.నెం.E1/463/VMD/14th FC/2015-16, A) పని పేరు: 14వ FC గ్రాంట్స్ కింద వేములవాడ మున్సిపాలిటీలోని 3 మరియు 15 వార్డులోని వివిధ ప్రదేశాలలో CC డ్రెయిన్లు, CC కల్వర్టుల నిర్మాణం మరియు CC రోడ్లు వేయడం, (ST కోసం రిజర్వ్ చేయబడింది), 2వ పిలుపు, B) మొత్తం అంచనా వ్యయం రూ. 15.91 లక్షలు, 4) నిట్.నెం. E1/470/VMD/14th FC/2019-20, A) పని పేరు: 14వ FC 2019-20 గ్రాంట్ల కింద వేములవాడ మున్సిపాలిటీలోని వార్డు నెం 5లో నాంపెల్లిలోని లక్ష్మీనర్సింహ కాలనీలోని నాంపెల్లి ఊరకుంటలో శ్మశాన వాటిక నిర్మాణం ST కోసం రిజర్వ్), 2వ పిలుపు, B) మొత్తం అంచనా వ్యయం రూ. 12.00 లక్షలు, 5) నిట్.నెం.E1/472/VMD/14th FC/2019-20, A) పని పేరు: 14వ FC 2019-20 గ్రాంట్స్ కింద వేములవాడ మునిసిపాలిటీలో వార్డు నం 13లో కోనాయిపల్లి వద్ద శ్మశానవాటిక నిర్మాణం, (ST కోసం రిజర్వ్ చేయబడింది), 2వ పిలుపు, B) మొత్తం అంచనా వ్యయం రూ. 10.00 లక్షలు, 6) నిట్.నెం. E1/473/ VMD/14th FC/2016-17, A) పని పేరు: లక్ష్మీపురం శ్మశాన వాటికలో అంత్యక్రియల చితి నిర్మాణం, 14వ FC 2016-17 మంజూరు కింద వేములవాడ మున్సిపాలిటీలో లక్ష్మీపురంలో ముస్లిం కబరిస్తాన్ కోసం కాంపౌండ్ వాల్ అప్రోచ్ రోడ్డు నిర్మాణం 2వ పిలుపు, B) మొత్తం అంచనా వ్యయం రూ. 14.00 లక్షలు, 7) నిట్.నెం.E1/474/VMD/SFC, A) పని పేరు: వేములవాడ మునిసిపాలిటీలో SFC(SCSP) గ్రాంట్స్ కింద వార్డు నెం 9లో SC కమ్యూనిటీ హాల్ నిర్మాణం, (SC కోసం రిజర్వ్ చేయబడింది), 2వ పిలుపు, B) మొత్తం అంచనా వ్యయం రూ. 20.00 లక్షలు, 8) నిట్.నెం.E1/475/VMD/15th FC/2021-22, A) పని పేరు: 15వ FC 2021-22 అన్‌టైడ్ గ్రాంట్స్ కింద వేములవాడ మున్సిపాలిటీలోని వివిధ ప్రదేశాలలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రైవేట్ లేబర్ మరియు మెషినరీని నిమగ్నం చేయడం ద్వారా డ్రైనేజీని డీసిల్టింగ్ చేయడం, 2వ పిలుపు, బి) మొత్తం అంచనా వ్యయం రూ 29.61 లక్షలు, 9) నిట్.నెం.E1/477/VMD/15th FC/2021-22, A) పని పేరు: మొక్కల నిర్వహణ ప్రైవేట్ కార్మికులు మరియు యంత్రాలు మొదలైన వాటి ద్వారా సెంట్రల్ మీడియన్‌లలో మరియు రోడ్ల పక్కన నాటిన మొక్కల నిర్వహణ 14వ FC 2019-20 గ్రాంట్స్ కింద వేములవాడ మున్సిపాలిటీలో హరితహారం కార్యక్రమంలో పనులు, 2వ పిలుపు, బి) మొత్తం అంచనా వ్యయం రూ.20.60 లక్షలు, 10) పనుల సంఖ్య (9), 11) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 17-01-2024 సమయం ఉ.11:00 గం. నుండి, 12) బిడ్‌ల స్వీకరణకు చివరి తేదీ:24-01-2024 సా.04:30 గం. వరకు, 13 ) ధర బిడ్ ప్రారంభ తేదీ & సమయం: 24-01-2024, సా.04:45 గం. నుండి.

సం/- కమిషనర్, వేములవాడ మునిసిపాలిటీ

DIPR.No.9477-PP/CL/Advt/1/2023-24, తేది: 16.01.2024

